**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.09.2018.**

**<u>ఇంటిలో పని చేస్తు దొంగతనం చేసిన కేసులలో నిందితునకు జరిమాన</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.40/2017 సెక్షన్ 381 ఐ.పి.సి.** కేసులో నిందితడైన విజయవాడ, క్రీస్తురాజపురానికి చెందిన బొక్కా సునీల్(25)పై ది.20.09.2018న 1వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషన్, అమ్మాకళ్యాణమండం వద్ద ఉండే యార్రగర్ల అరుణ అను ఆమె ఇంటిలో పని చేసే పై నిందితుడు ది.31.12.2016వ తేది ఆమె ఇంటిలో బెడ్‌రూమ్‌లో కబ్‌బోర్డులో పెట్టిన బంగారపు వస్తువును పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జానకీ రామయ్య గారు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీస్‌వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ.పి.రామకృష్ణ గారు దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, క్రీస్తురాజపురానికి చెందిన బొక్కా సునీల్(25)ను ది.16.02.2017అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన విజయవాడ, క్రీస్తురాజపురానికి చెందిన బొక్కా సునీల్(25)పై నేరం రుజువు కావడంతో 1వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.20.9.18న ఇతనికి రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --